

డబుల్ బెడ్ రూమ్‌లపై సమగ్ర విచారణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి

త్వరగా పరిష్కరిస్తానని హామి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి రాజేష్

ఖానాపూర్ నవంబర్ 2(ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో కొమురం భీమ్ చౌరస్తా లో గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లపై సమగ్రంగా త్వరగా విచారణ చేపట్టి అనార్హులను తొలగించి, అర్హులైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రాకి వినతిపత్రం సమర్పించినట్లు సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పంపకాలు చేసే క్రమంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం 3 నవంబర్ 2026 పేజీలు : 8

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, ప్రజా జ్యోతి ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలించి, ని ర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా అధికారులను ఆదే శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహి స్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.





మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధికి రూ.925 కోట్ల నిధులు మంజూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో మహిళా కలెక్టర్లు సందడి!

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా వేడుకలు..

నేరడిగొండ, నవంబర్ 02 (ప్రజా జ్యోతి): మండలంలోని కుమారి గ్రామ పాఠశాలలో సోమవారం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శిక్షణ కలెక్టర్ల పర్యటనలో భాగంగా గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో పాటు పాఠశాల విద్యార్థులతో కలిసి మహిళా శిక్షణ కలెక్టర్లు బతుకమ్మ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ మహిళలతో కలిసి సందడి చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు, మహిళా కలెక్టర్లు ఉత్సాహంగా పాల్గొనడం



ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం మహిళా శిక్షణ కలెక్టర్లు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అడిగిన వెంటనే ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు మహిళా సంఘాల సభ్యులకు, పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 2 ,(ప్రజాజ్యోతి)ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 2 ,(ప్రజాజ్యోతి)ఉద్యోగులంతా విధి నిర్వహణతో పాటుగా తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లో, ఉద్యోగుల కోసం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్లోని అధికారులు, ఉద్యోగులంతా వైద్య శిబిరంలో ఉచితంగా రక్త పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. మనకు తెలియకుండానే మనలోపల ఎన్నో అనారోగ్య సమస్యలు ఉండే అవకాశం ఉందని, ముందుగానే పరీక్షలు చేసుకొని అనారోగ్య సమస్యలు తెలుసుకోవడం ద్వారా ఎంతో మేలు ఉంటుందన్నారు. తగిన మందులు, జాగ్రత్తలు, జీవనశైలిలో మార్పుల ద్వారా మంచి ఆరోగ్యకర జీవితాన్ని పొందవచ్చునని చెప్పారు. ఎవరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని వివరించారు. ప్రతి రోజు శారీరక వ్యాయామాలు, యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.కలెక్టరేట్ ఉద్యోగులంతా రక్త పరీక్షలు పూర్తి చేసుకునే వరకు వైద్య శిబిరం కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ల పై సమగ్ర విచారణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి

త్వరగా పరిష్కరిస్తానని హామి

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి రాజేష్

ఖానాపూర్ నవంబర్ 2(ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో కొమురం భీమ్ చౌరస్తా లో గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లపై సమగ్రంగా త్వరగా విచారణ చేపట్టి అనార్హులను తొలగించి, అర్హులైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రాకి వినతిపత్రం సమర్పించినట్లు సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో పంపకాలు చేసే క్రమంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేశారు. ఎంపికలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, విచారణ పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు బాధ్యతతో జరిగిన పొరపాట్లు సర్దిది నిజమైన పేదలకు డబల్ బెడ్ రూమ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జిల్లా కలెక్టర్లు నలుగురు మారారు.డబల్ బెడ్ రూమ్‌ల సమస్య పరిష్కరించలేదు. ఖానాపూర్ కరువు ప్రాంతం తీవ్రంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కరువు తీవ్రంగా ఎదుర్కొంటున్నప్పటికీ పేదలు అద్దె చెల్లించ లేనటువంటి పరిస్థితుల్లో కనీసం తినడానికి తిండి లేనటువంటి పరిస్థితి కనబడుతోంది.అటువంటి పేదలకు డబుల్ బెడ్ రూములు



ఇవ్వకుండా, సమస్యను పరిష్కరించకుండా, సమస్యని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు ప్రభుత్వాలు అధికారులు పేద ప్రజల పక్షాన ఉండాల్సింది కానీ దానికి విరుద్ధంగా ఈరోజు కనబడుతుంది. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల జాబితా పూర్తిగా పరిశీలించాలని, ప్రతి లబ్ధిదారున్ని అర్హత కుటుంబ వివరాలు సొంత ఇల్లు స్థలం ఆదాయం పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగించాలని, కోరారు విచారణ పేరుతో కాలయాపన చేయకుండా నిర్ణీత పూర్తిస్థాయిలో విచారణ త్వరగా పూర్తిచేయాలని, అనర్హులను తొలగించి, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, డబుల్ బెడ్ రూమ్ ల సాధన కమిటీ కన్వీనర్ తోటరాధ, కో కన్వీనర్ షేక్ గౌస్, మజ్జిత్,షాదుల్లా,లక్ష్మి,గీత,రుక్మ,కమల, గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.

సత్యం ట్రెడిషనల్ యోగ ఆశ్రమాన్ని సందర్శించిన విజేత విద్యార్థులు

నవంబర్ 2(ప్రజా జ్యోతి):నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నవాపేటలో గల సత్యం ట్రెడిషనల్ యోగ ఆశ్రమాన్ని ఖానాపూర్ లోని విజేత పాఠశాల విద్యార్థులు సందర్శించి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ గురువు సత్యం విద్యార్థులకు ఆయుర్వేద వైద్యం, యోగ, ధ్యానం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు తలెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెప్తూ విద్యార్థులలో



మనోధైర్యం నింపారు. తదనంతరం ఆశ్రమంలో రోగులకు అందించే వైద్యాన్ని విద్యార్థులకు వివరించారు.

అదేవిధంగా ఆశ్రమంలో పెంచుతున్న వివిధ రకాల పండ్ల మొక్కలను మరియు అవి ఆయుర్వేద వైద్యానికి ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. ఇందులో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి





రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపులకు సంబంధించి ఫారం-6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రతి ఓటరుకు సంబంధించి తొలగింపునకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాలని సూచించారు.

గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిశీలన, పరిష్కారానికి సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, రంగోలి పోటీల నిర్వహణకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ప్రాధాన్యత

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ చేపట్టాలి

గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదులోని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, చట్టపరిధిలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిష్కరించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో నేరుగా మాట్లాడి, సమస్యలకు సంబంధించిన వాస్తవాలను పరిశీలించి, అవసరమైన విచారణ చేపట్టి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయం, సంకోచం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్లను లేదా పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారానికి మధ్యవర్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, ఎలాంటి పైరవీలు లేకుండా తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం, బాధితులకు సత్వర న్యాయం కల్పించడం, పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా, ప్రజలకు అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య సన్నిధిలో ఆడే గజేందర్



నేరడిగొండ నవంబర్ 02 (ప్రజాజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన అయోధ్యలోని శ్రీరామ మందిరాన్ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరాముడి దర్శించుకుని, శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారుఆయన వెంట బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, సీనియర్ నాయకులు సాయన్న ముదిరాజ్,బుక రాములు,జిల్లా ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు సుద్దులు అరుణ్, తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 2 ,(ప్రజాజ్యోతి) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతి, పెండింగ్ ఫారం- 6,7,8 దరఖాస్తుల పరిష్కారం, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, తదితర అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, ఎస్ఐఆర్‌లో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అనర్హుల విషయంలో తగిన ఆధారాలతో రికార్డులు భద్రపరచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను మొత్తం పారదర్శకంగా పూర్తి చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతు గర్జన పేరుతో బి ఆర్ ఎస్ రాజకీయ డ్రామా

రైతుల సమస్యలపై మాట్లా డకుండా కేటీఆర్ పసలేని విమర్శలు

చనాక--కొరాట బ్యారేజ్ అ వినీతిపై సమాధానం చె ప్పాలి

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అ న్యాయం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు బాలూరి గోవర్ధ న్ రెడ్డి, పసుల చంటి

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2,(ప్రజా జ్యోతి) ఆదిలాబాద్‌లో ఆదివారం బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ నిర్వహించిన కా ర్యక్రమం రైతు గర్జన కాదని, రైతుల పేరుతో నిర్వహించి న ఒక రాజకీయ ఈవెంట్ షో (డ్రామా)మాత్రమేనని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పా ర్టీ అధికార ప్రతినిధులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, పసుల చంటిలు విమర్శించారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల తీరుపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు.బాలూరి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, చనాక--కొరాట బ్యారేజ్ ని ర్మాణంలో అవినీతి జరిగినట్లు ఆయన సొంత సోదరి కల్వకుంట్ల కవిత చేసిన ఆ రోపణలకు సమాధానం చె బుతారని ఆశిస్తే కేటీఆర్ వా టిని పక్కనపెట్టి పసలేని రా జకీయ విమర్శలు చేశారని అన్నారు. తొలుత రూ.350 కోట్లుగా అంచనా వేసిన ప్రాజెక్టు వ్యయం సుమారు రూ. 1,800 కోట్లకు చేరినా, ఆదిలా బాద్ జిల్లాలో ఒక్క ఎక రానికైనా సాగునీరు అందిం చలేని పరిస్థితి ఎందుకు ఏ ర్పడిందో ప్రజలకు సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్--నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ ప్రైపోర్ట్ ఏర్పాటు చేస్తామని గతంలో హామీలు ఇచ్చిన కే సీఆర్ ప్రభుత్వం కనీసం ఒక్క ఎకరం భూమిని కూడా సేకరించలేకపో యిందని బాలూరి గోవర్ధన్ రెడ్డిఅన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఇండస్ట్రియల్ కారి డార్ వంటి కీలక ప్రాజెక్టులపై ప్రభుత్వం ముందడుగు వేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నప్పటికీ రైతులు పండించిన పంటను, ప్రతి గింజను కొనుగోలు చేసేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని బ డే బై చోటే బాయ్ అనడం వింతగా ఉందని, కెసిఆర్ హయాంలో కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ దిగిరాష్ట్రానికి అన్యాయం చేశారని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను, బీజే పీ సిద్ధాంతాలను వ్యతిరేకంగా రాజకీయ పోరాటాలు చేస్తూనే, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అభివృద్ధి పనులకు నిధులు సాధించడం ముఖ్యమంత్రి పరిపాలనా దక్షతకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించ లేదని, బోర్లలో నీరు ఉన్న రై తులు వ్యవసాయం చేసుకో వచ్చని, ప్రాజెక్టుల కింద సా గునీటిని వినియోగించుకునే రైతులు డిసెంబర్ 31లోపు మూడోతడి అందేలా పంటల ప్రణాళిక చేసుకోవాలని మాత్రమే సూచించారని బాలూరి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులను తప్పుదో వ పట్టించి ప్రభుత్వంపై వ్య తిరేకత పెంచాలనే ఉద్దేశంతో కేటీఆర్ అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సొంత సోదరి కవిత చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పలేని కేటీఆర్ ఇతరు ల పై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధికా ర ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ కేటీఆర్ ఆది లాబాద్‌కు రైతుల సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయంగా తమ పార్టీ నాయకులను ప్రోత్సహించ డానికి, తమ బలాన్ని ప్రద ర్శించడానికి వచ్చినట్లు ఉందని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉ న్న సమయంలో ఆదిలాబాద్ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కడెం ప్రాజెక్టును కాపాడలేక పోవడంతో పాటు కుప్టి ప్రాజెక్టును నిర్మించ లేకపోయారని, అలాగేచి క్మాన్ ప్రాజెక్టు వంటి ప్రాజెక్టులను కూడా పూర్తి చేయలేక పోయారని విమర్శించా రు. జిల్లాకు ఉపయోగపడే సా గునీటి ప్రాజెక్టుల కంటే కాళే శ్వరం ప్రాజెక్టు పేరుతో రాజ కీయ ప్రచారానికే బీఆర్ఎస్ ప్రాధాన్యత ఇచ్చిందని ఆరో పించారు. రైతు కుటుంబాలకు ప్రభుత్వం అండగా లేద ని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఖండి స్తూ, రైతు బీమా పథకం ద్వారా అర్హులైన రైతు కు టుంబాలకు ప్రభుత్వం ఆర్థి క భరోసా కల్పిస్తోందని తెలి పారు.కేసీఆర్, కేటీఆర్ హ యాంలో ఆదిలాబాద్ జిల్లా కు ప్రత్యేకంగా ఎలాంటి ప్రా ధాన్యత ఇవ్వలేదని, సిద్దిపే ట, గజ్వేల్, సిరిసిల్ల ప్రాంతా లకే అభివృద్ధిని పరిమితం చేశారని ఆరోపించారు. యూరియా సరఫరా, యాప్ విధానం విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభు త్వంపై నెట్టడం సరికాదని అన్నారు. రైతులు యూరి యా కోసం ఇబ్బందులు ప డకుండా ఇంటి నుంచే పొందేలా ప్రభుత్వం చర్యలు చే పడుతోంద ని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉందని, దేశంలోని పలు రాష్ట్రాల్లోనూ వాతావరణ



పరిస్థితుల కారణంగా పంటలపై ప్రభావం పడుతోందని, తెలంగాణలో మాత్ర మే కరువు పరిస్థితులు ఉ న్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేయడం సరి కాదని పసుల చంటి అన్నారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో కరువు మండలాల ప్రకటనతో పాటు రైతులకు ఆర్థిక సహాయం అందించేందు కు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు, రాష్ట్ర ప్ర యోజనాల కోసం రాజకీ యాలకు అతీతంగా కలిసి కేంద్ర ప్రభుత్వం బిజెపి పై పోరాడేందుకు కాంగ్రెస్ ప్రభు త్వం సిద్ధంగా ఉందని, అయితే రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించడం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని ఆయన హితవు పలికారు.రైతుల స మస్యలపై నిజమైన చిత్తశు ద్ధి ఉంటే గత పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో, చనాక--కొరాట బ్యారేజ్ ద్వారా ఒక్క ఎకరానికైనా సాగునీరు ఎందుకు అందిం చలేకపోయారో కేటీఆర్ ప్రజలకు వివరించాలని ఇరు వురు నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యల కు పరిష్కారం చూపించడ మేనిజమైన రైతు గర్జన త ప్ప, ప్రజలతో చప్పట్లు కొట్టించుకోవడం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కీజర్ పాష, జిల్లా కాంగ్రెస్ ఆర్గనై జేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అని ల్ కుమార్, జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, గోనెల స్వామి, యూత్ కాంగ్రెస్ ప ట్టణ అధ్యక్షుడు సుగత్, పట్టణంలోని వార్డు ప్రెసిడెంట్లు సంతోష్, ఫహీం, టౌన్ కాంగ్రెస్ సెక్రెటరీ ఆదిల్, రాజా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టు రైతుల పొట్ట కొడుతున్న అటవీ అధికారులు!

చోద్యం చూస్తున్న నాయకులు.. మరో పోరాటానికి సిద్ధమవుతున్న పట్టు రైతులు

చెన్నూరు నియోజకవర్గం, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):అటవీ అధికారులు పట్టు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ రైతుల పొట్ట కొడుతున్నారని, ఇంత జరుగుతున్నా స్థానిక నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం కొత్తపల్లి గ్రామంలో ఆదివాసీ రైతులు సాగు చేసిన దసలీ పట్టు పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ రైతులు తమ తాతల కాలం నుంచి దసలీ పట్టు పంటపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వీరికి ఈ పంట తప్ప ఇతర సొంత వ్యవసాయ భూములు లేవని, పట్టు పరిశ్రమే వారి కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని పేర్కొన్నారు.ఇప్పటికే సాగు చేసిన పంటలు సుమారు 20 రోజులు పూర్తి చేసుకున్నాయని, మరో 20 రోజుల్లో పంట చేతికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అయితే, అటవీ శాఖ అధికారులు ఇప్పటికే



పలుమార్లు దసలీ పంటలను ధ్వంసం చేశారని ఆరోపించారు. పంటలను ధ్వంసం చేయవద్దని రైతులు ఎంతగా వేడుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీ రైతులపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించకపోవడం విచారకరమన్నారు. కష్టపడి సాగు చేసిన పంట చేతికి వచ్చే సమయంలో ధ్వంసం చేయడం వల్ల రైతుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు.ఇకనైనా మంత్రి వివేక్ వెంకటస్వామి వెంటనే జోక్యం చేసుకుని ఆదివాసీ రైతుల దసలీ పంటలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కొద్ది రోజుల్లో చేతికి వచ్చే పంటను ధ్వంసం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రైతులకు న్యాయం చేయకపోతే మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. తమ జీవనాధారాన్ని కాపాడుకునేందుకు పట్టు రైతులు మరో పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తలండి ముత్తయ్యతో పాటు రైతులు కోరితే బాపు, కొంక మల్లయ్య, మహేష్, గావిడి సారయ్య, ఆత్రం రాకేష్, లక్ష్మణ్, ఎలాది లీల, ఆలం అఖిల, కోరితే వెంకటేష్, రాజేష్, ఆలం రవి, గుంటీ కిష్టయ్య, చింతకుంట్ల లస్మయ్య, మొల్ల పోషం, శేఖర్, చందు తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం

కేటీఆర్‌కు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జాదవ్ నరేష్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2,(ప్రజా జ్యోతి) బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆదిలాబాద్ జిల్లాకు చేసిందే మీ లేదని, ఇప్పుడు రైతు గ ర్జన పేరుతో ఆదిలాబాద్‌కు వచ్చి రైతుల గురించి మా ట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ విమ ర్శించారు.ఢిల్లీలో నిర్వహిం చిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, వ్యవసాయ పనిముట్లు, గి ట్టుబాటు ధర కల్పించడంలో ఎలాంటి చొరవ చూపలే దని ఆరోపించారు. 2014కు ముందు ఉన్న ప్రాజెక్టులు, చెరువులు మినహా కొత్తగా కనీసం ఒక్క ఎకరానికైనా అదనంగా సాగునీరు అం దించారా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు.గిరిజనులు, దళితులు అధికంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో పదేళ్లలో కనీసం యూనివర్సిటీ, ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించలేదన్నారు. పరిశ్రమల శాఖమంత్రిగా పనిచేసిన కేటీఆర్ జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని విమర్శించారు. చనాకా–కొరాట ప్రాజె క్టు డీపీఆర్ తొలుత రూ.35 0 కోట్లతో రూపొందించగా, ఇప్పుడు దాని వ్యయం దాదాపు రూ.2,000 కోట్లకు చేరిందని, దీనికి గత బీఆర్ఎ స్ ప్రభుత్వమే బాధ్యత వ హించాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు మానుకుని అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆదిలాబాద్ జిల్లాకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని, తాను ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.రైతు రుణమాఫీ విషయంలో రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని అర్హులైన కుటుంబాలకురూ. 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసినట్లు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన స మయంలో మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎ స్ ప్రభుత్వం సుమారు రూ. 8 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని ఆరోపించారు. కాళే శ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, సుమారు రూ.1.26 లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదని విమర్శించారు.తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు



నిర్మాణం చేపట్టి ఉంటే గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశం ఉండేదని, కాళేశ్వరం మార్పుతో విద్యుత్ ఖర్చులు, నిర్వహణ భారం పెరిగాయని ఆరోపిం చారు. ప్రభుత్వ ఉద్యోగుల కు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, గ త ప్రభుత్వ హయాంలో నె లాఖరు వరకు కూడా జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉం డేదని అన్నారు.కాంగ్రెస్ ప్ర భుత్వం ఇంకా రెండేళ్ల సమ యం ఉన్నందున ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవే ర్చేందుకు కట్టుబడి ఉందని డాక్టర్ నరేష్ జాదవ్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, టీపీ సీసీ ప్రధాన కార్యదర్శులు దుర్గం భాస్కర్, ఇంద్రకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 15 వరకు జనజాతి గౌరవ దివస్ వేడుకలు

గిరిజన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలపై

వివిధ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి జనజాతి గౌరవ దివస్‌ను పురస్కరించుకుని జిల్లాలో ఈ నెల 15వ తేదీ వరకు వివిధ అవగాహన, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేడుకలకు సంబంధించిన గోడపత్రాలను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్రను ప్రజలకు తెలియజేయడమే వేడుకల ముఖ్య ఉద్దేశమన్నారు భగవాన్ బిర్సా ముండా తదితర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు, యువతలో గిరిజన వారసత్వంపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 3న పాఠశాలలు, కళాశాలలు, గిరిజన వసతి గృహాల్లో గిరిజన చరిత్రపై అవగాహన కార్యక్రమాలు, 4న చిత్రలేఖనం, నినాదాల పోటీలు, 5న వ్యాసరచన, కథారచన, కవితా పోటీలు నిర్వహించనున్నారు. 6న సంప్రదాయ కళలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై శిక్షణ శిబిరాలు, 7న గిరిజన కళలు, చేతివృత్తులు, సంగీత వాయిద్యాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.9న క్విజ్ పోటీలు, 10న గిరిజన విద్య, ఆరోగ్యం,



పోషకాహారం, సంక్షేమ పథకాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, 11న మొక్కలు నాటడం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. 12న వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన గిరిజన ప్రముఖులకు సన్మానం, 13న సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, జానపద సంగీతం, నాటకాలు నిర్వహించనున్నారు.14న గిరిజన వారసత్వ ఫొటో ప్రదర్శనలు, సంప్రదాయ చేతివృత్తుల ప్రదర్శనలు, పోటీల్లో విజేతల ప్రతిభా ప్రదర్శనలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. 15న జనజాతి గౌరవ దివస్ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా, ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి స్మారక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాలను ఐటీడీఏలు, పాఠశాలలు, గిరిజన వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, విద్యాసంస్థలు, గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలు భాగస్వాములై వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

మంచిర్యాల కార్పొరేషన్ అభివృద్ధికి రూ.925 కోట్ల నిధులు మంజూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు







మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.925 కోట్ల నిధులు మంజూరు చేసిన సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం సంబరాలు నిర్వహించారు . పట్టణం లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం రూ.925 కోట్ల భారీ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఐబీ చౌరస్తా నుంచి ఎం కన్వెన్షన్ హాల్ వరకు పాదయాత్ర నిర్వహించి, అక్కడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయలింగు, మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత,



కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలి

శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్

నవంబర్ 4, 5 తేదీల్లో శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ప్రత్యేక శిబిరం

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, కోల్‌మైన్స్ పెన్షనర్లు సీఎంపీఎఫ్ సేవలు నిరంతరాయంగా పొందేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ సోమవారం కోరారు. విశ్రాంత ఉద్యోగులు, వారి భార్యలు జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, కోల్‌మైన్స్ పెన్షనర్ల సౌకర్యార్థం సీఎంపీఎఫ్ గోదావరిఖని రీజియన్ ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 5.0 నిర్వహిస్తున్నట్లు తెలిపారు . నవంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, భూపాలపల్లి, ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3 ఏరియాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాల సంక్షేమ అధికారులు, సీఎంపీఎఫ్ డీలింగ్ క్లరికల్ సిబ్బందికి మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసే విధానంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిబిరానికి నేరుగా వచ్చే విశ్రాంత ఉద్యోగులు, కోల్‌మైన్స్ పెన్షనర్లకు ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్లను రెన్యువల్ చేసేందుకు అవసరమైన సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు, కోల్‌మైన్స్ పెన్షనర్లు సద్వినియోగం చేసుకొని సకాలంలో తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను రెన్యువల్ చేసుకోవాలని డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.




కరువు కాంగ్రెస్ తెచ్చిందన్న విపక్షాల ఆరోపణలు అవాస్తవం

ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతోనే కరువు పరిస్థితులు

మంచిర్యాల నియోజకవర్గంలో తాగునీటి కొరత లేదు

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు





మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కరువు పరిస్థితులను తీసుకొచ్చిందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సోమవారం తీవ్రంగా ఖండించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల ప్రభావంతోనే కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. గత యాభై ఏళ్లుగా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఎల్‌నినో రూపంలో ప్రకృతి విలయతాండవం చేస్తోందని ఈ వాస్తవాలు తెలియకుండా విపక్ష నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎం. కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో ఎల్లంపల్లి, కడెం ప్రాజెక్టుల్లోకి వరదనీరు చేరిందని, ప్రస్తుతం తాగునీటి అవసరాలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో తాగునీటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే సాగునీటి లభ్యత పరిమితంగా ఉన్నందున రైతులు రెండో పంట సాగు చేయవద్దని, అందుబాటులో ఉన్న నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. కడెం ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాళ్లకు పగుళ్లు ఏర్పడటంతో 42వ డిస్ట్రిబ్యూటరీ వరకు నీరు చేరడం లేదని వెల్లడించారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన మారుపేర్ల సమస్య త్వరలో పరిష్కారం కానుందని, కార్మికుల ఆదాయపు పన్నును యాజమాన్యమే భరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల సమస్య కూడా పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచిర్యాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని పేర్కొంటూ, తాజాగా నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా తనకు అనూహ్య స్థాయిలో ప్రజల మద్దతు లభించిందని అన్నారు. మంచిర్యాల ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి ప్రతిఫలంగా నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు పూదరి తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయలింగు, మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో

విద్యార్థులకు కృత్రిమ మేధస్సుపై అవగాహన

అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక కార్యక్రమం



మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -- ఏఐ), అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలు, వివిధ రంగాల్లో వాటి వినియోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్. వీరన్న విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత, దాని ఆచరణాత్మక అనువర్తనాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. వివిధ ఏఐ సాధనాల వినియోగం, నూతన సాంకేతిక ఆవిష్కరణలు, వాస్తవ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వినూత్న పరిష్కారాలను కనుగొనే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్ అవకాశాలకు సాంకేతిక పరిజ్ఞానం అన్నారు .ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం విద్యార్థులకు ఎంతో అవసరమని, విద్యా, వైద్య, పరిశోధన, పారిశ్రామిక తదితర రంగాల్లో ఏఐ వినియోగం విస్తరిస్తోందని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సునీత మార్గదర్శకత్వంలో, అధ్యాపకురాలు కె. సరిత సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి (హెచ్ఓడీ) జిక్రాన్‌తో పాటు అధ్యాపకులు లలిత, మౌనిక పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా సీసీ రోడ్ల నిర్మాణం

గొల్లగూడ, కొమ్ముగూడ ఎస్సీ కాలనీల్లో పనులు ప్రారంభం

సర్పంచ్ చిలుకూరి కళ్యాణి సతీష్ వెల్లడి



ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ఆసిఫాబాద్మండలంలోని ఈదులవాడ గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలోని గొల్లగూడ, కొమ్ముగూడ ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ చిలుకూరి కళ్యాణి సతీష్ ప్రారంభించారు.గొల్లగూడలో రూ.4 లక్షల అంచనా వ్యయంతో, కొమ్ముగూడ ఎస్సీ కాలనీలో రూ.3. 1,60 లక్షల వ్యయంతో ఈ రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వసతి కల్పించడమే తమ ధ్యేయమని తెలిపారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజల అవసరాలను గుర్తించి, దశలవారీగా మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గజ్జెల స్రవంతి, రుకుం మానస, మిట్ట సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఎశన్న, తిరుపతి, సంతోష్, లక్ష్మణ్, శ్రీశైలం, సంతోషం, సాయి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పనులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సర్పంచ్

గ్రామంలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక చర్యలు



ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా వాంకిడి మండలం ఖమన గ్రామపంచాయతీ సర్పంచ్ గేడం సునీత ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తూ, నాలీలను శుభ్రం చేయించే పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నారు. దీంతో దోమల వ్యాప్తి తగ్గి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ గేడం సునీత సూచించారు.

అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి

జన్నారం,నవంబర్2(ప్రజాజ్యోతి) గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజాప్రతినిధులు సూచించారు. సోమవారం జన్నారం మండలంలోని లోతరే గిరిజన గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు గుడ్లు, పప్పు తదితర పౌష్టికాహార సామగ్రిని సర్పంచ్ బోడ శంకర్ నాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మూడు నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కవిత చిన్నారులు గర్భిణీలు పాల్గొన్నారు.అదేవిధంగా జన్నారం మండలంలోని తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రం-1లో కూడా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత రవి నాయక్ పాల్గొని పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వం అందించే



గుడ్లు, పప్పు తదితర పోషక విలువలున్న ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జాడి సంజీవరాణి, ఆయా మమత, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు. తల్లులు తమ పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు..

కన్నెపల్లిలో జోరుగా టీఎన్జీవో సభ్యత్వ నమోదు

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవో) సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి యూనిట్ కార్యదర్శి ఎంబడి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కన్నెపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన సుమారు 25 మంది ఉద్యోగులు టీఎన్జీవో సంఘంలో సభ్యత్వం స్వీకరించారు. ఈ



కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం.. జాతీయస్థాయికి సాత్విక్ చారి ఎంపిక



విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మ

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): ఎస్.జి.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-17 బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మంచిర్యాల అభ్యాస జూనియర్ కళాశాల విద్యార్థి రాచకొండ సాత్విక్ చారిని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, శ్రీమతి కొక్కిరాల సురేఖమ్మ లు సోమవారం అభినందించారు. అభ్యాస జూనియర్ కళాశాలలో సీఈసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న సాత్విక్ చారి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో జాతీయస్థాయి పోటీల్లోనూ అద్భుత ప్రతిభ కనబరిచి మంచిర్యాల జిల్లాకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సాత్విక్ చారి సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, అభ్యాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్, కళాశాల కరస్పాండెంట్ రమణ, డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, మానయ్య తదితరులు పాల్గొన్నారు.

జన్నారం మండలంలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



జన్నారం,నవంబర్2(ప్రజాజ్యోతి)జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో సోమవారం రోజున జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి చెందిన ఏడీఏ. పిపి గోపి మండల వ్యవసాయ అధికారి వీరన్న తో కలిసి తనిఖీలు నిర్వహించారు.మండలంలోని పొనకల్,కలమడుగు, జన్నారం గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల రికార్డులు, బిల్ బుక్స్ మరియు ఈ-పాస్ యంత్రంలో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ పీపీ గోపి మాట్లాడుతూ డీలర్లు ప్రతిరోజూ స్టాక్ రిజిస్టర్లను అప్‌డేట్ చేయాలని, దుకాణాల్లో స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని, ఈ-పాస్ యంత్రంలో నమోదైన నిల్వలకు, వాస్తవ నిల్వలకు ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులను విక్రయించాలని, రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీలర్లకు సూచించారు. ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు తావులేకుండా, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందని అధికారులు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ స్థానం

విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ అభినందనలు



ఆసిఫాబాద్, నవంబర్ 2 ప్రజా జ్యోతి రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మేడ్చల్ జిల్లాలోని సన్‌ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో అక్టోబర్ 29 నుంచి 31 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో జట్టు సభ్యులను జిల్లా కలెక్టర్ కె.హరిత అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానం సాధించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ క్రీడారంగంలో మరింత రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తిరుపతి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, జట్టు మేనేజర్ ఎం.రమేష్, కోచ్ బి.రాజశేఖర్, ఖేలో ఇండియా కోచ్ కడతాల రాకేష్, పీడీలు విద్యాసాగర్, ప్రవీణ్, ప్రభాకర్, చిరంజీవి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి







క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజావాణిలో 56 దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలో "ప్రజావాణి" కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి సోమవారం అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌కు చెందిన లింగంపల్లి లక్ష్మి తనకు, తన భర్తకు వృద్ధాప్యం వచ్చిందని, తాను దివ్యాంగురాలినని, భర్త కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారని, తమకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కన్నెపల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన శివలి జగదీష్ సమాచార హక్కు చట్టం కింద కోరిన సమాచారాన్ని అందించాలని దరఖాస్తు సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన లక్షెట్టి రాజమల్లు జీఓ నంబర్ 59 కింద ఇంటి క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరగా, శ్రీశ్రీనగర్‌కు చెందిన జనగామ రాజబాబు ఇప్పటికే జీఓ నంబర్ 59 కింద దరఖాస్తు చేసుకుని రుసుము చెల్లించినందున పట్టా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జన్నారం మండలం చింతగూడకు చెందిన మేకల అక్షయ్ కుమార్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌తో పాటు ఇతర నిధులు మంజూరు చేసి గ్రామంలోని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, శిథిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని వేర్వేరుగా దరఖాస్తులు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్‌కు చెందిన జగ్గం బొందయ్య తన భూమిలో కొందరు అక్రమంగా ఇళ్లు నిర్మిస్తూ విక్రయాలకు పాల్పడుతున్నారని, సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మూడో సమావేశం నిర్వహించి అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ ప్రతినిధులు దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో మొత్తం 56 దరఖాస్తులు అందాయని, ప్రతి అర్జీని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జనజాతి గౌరవ దివస్ గోడప్రతుల ఆవిష్కరణ

అనంతరం భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని పురస్కరించుకుని గ్రామస్థాయిలో నిర్వహించనున్న జనజాతి గౌరవ దివస్ కార్యక్రమాలకు సంబంధించిన గోడప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజనుల చరిత్ర, వారసత్వం, స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్రపై అవగాహన కల్పించడంతో పాటు మౌలిక వసతుల కల్పన, చిత్రలేఖనం, వ్యాసరచన, కథా రచన, కవితలు, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. గిరిజన సంస్కృతి, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్య, పోషకాహారం, సంక్షేమ పథకాల అమలు, మొక్కలు నాటడం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గిరిజన రంగాల్లో ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను సన్మానించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనజాతి గౌరవ దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

రెండు చౌకదుకాణాలను ఒకే వ్యక్తి నిర్వహించడంపై గ్రామస్థుల అభ్యంతరం

దుకాణాల కేటాయింపులు రద్దు చేసి స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించాలి

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): తాళ్లపల్లి, సింగపూర్ ఆర్ అండ్ ఆర్ గ్రామాలకు చెందిన రెండు చౌకధరల దుకాణాలను భార్యాభర్తల పేర్లపై కేటాయించినప్పటికీ ఒకే వ్యక్తి నిర్వహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సదరు దుకాణాల కేటాయింపులను రద్దు చేసి స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని రెండో డివిజన్ కార్పొరేటర్ బొడ్డు స్వప్నతో పాటు ఆయా గ్రామాల నివాసులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నవంబర్ 2న జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. సల్గని రాజేంద్రప్రసాద్ పేరుపై ప్లాటు నంబర్ 15, ఆయన భార్య సల్గని విజయలక్ష్మి పేరుపై ప్లాటు నంబర్ 16లో రెండు చౌకధరల దుకాణాలు ఉన్నాయి. ప్లాటు నంబర్ 15 మంచిర్యాల 24వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉండగా, ప్లాటు నంబర్ 16 నీలారావుపల్లి 9వ వార్డులో ఉంది. ఈ రెండు ప్రాంతాల మధ్య సుమారు ఐదు కిలోమీటర్ల దూరం ఉందని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా ఈ రెండు దుకాణాలను ఒకే వ్యక్తి నిర్వహిస్తున్నారని, ఒక్కో ప్రాంతంలో కేవలం ఐదు లేదా ఆరు రోజులు మాత్రమే రేషన్ పంపిణీ చేయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రేషన్ పంపిణీ సమయంలో మహిళలు, వృద్ధులు వికలాంగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని సల్గని రాజేంద్రప్రసాద్, సల్గని విజయలక్ష్మి పేర్లపై ఉన్న ప్లాటు నంబర్లు 15, 16 చౌకదుకాణాల కేటాయింపులను రద్దు చేసి, ఆయా గ్రామాలకు చెందిన నిరుద్యోగులకు దుకాణాల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని, సల్గని రాజేంద్రప్రసాద్‌పై చట్టప్రకారం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. తమకు న్యాయం చేయాలని కార్పొరేటర్ బొడ్డు స్వప్నతో పాటు తాళ్లపల్లి, సింగపూర్ ఆర్ అండ్ ఆర్ గ్రామాల నివాసులు విజ్ఞప్తి చేశారు.



సింగరేణికి రావాల్సిన రూ.60 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

ట్రాన్స్‌కో, జెన్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేతకు ఉద్యమిస్తాం
ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య
యువ కార్మికుల చేరికలతో ఏఐటీయూసీకి నూతన బలం

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణికి రావాల్సిన రూ.60 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని, ట్రాన్స్‌కో, జెన్‌కోకు బొగ్గు సరఫరా నిలిపివేతకు ఉద్యమిస్తామని , యువ కార్మికుల చేరికలతో ఏఐటీయూసీ కార్మిక సంఘానికి నూతన బలం, ఉత్సాహం లభిస్తోందని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని సీహెచ్‌పీ వద్ద సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్‌పై ఆసక్తితో పలువురు యువ కార్మికులు ఏఐటీయూసీలో చేరగా, వారికి సీతారామయ్య కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మికుల హక్కులు, ప్రయోజనాలను పోరాటాలు, ఉద్యమాల ద్వారానే సాధించుకోవాల్సి ఉంటుందన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సేవ్ సింగరేణి జాతా, హెడ్ ఆఫీస్ ముట్టడి, సమ్మె నోటీసు, విద్యుత్ సౌధ ముట్టడి వంటి అనేక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సమ్మె నోటీసు అనంతరం ఆర్ఎల్‌సీ వద్ద జరిగిన వివిధ దశల చర్చల ద్వారా 24 ప్రధాన డిమాండ్లపై ఒప్పందం సాధించామని, సాధించిన హక్కులను కాపాడటంతో పాటు ఒప్పందాల్లోని ప్రతి అంశాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అగ్రిమెంట్లు చేయించడమే కాకుండా వాటిని అమలు చేయించే బాధ్యత కూడా తమదేనని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల పెండింగ్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇప్పించాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలు సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్మికుల కష్టార్జితంతో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ సంస్థకు రావాల్సిన నిధులు పేరుకుపోవడం ఆర్థిక ప్రయోజనాలకు నష్టం కలిగిస్తోందన్నారు. బకాయిల చెల్లింపులో ప్రభుత్వం, సంబంధిత సంస్థలు నిర్లక్ష్యం వహిస్తే కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, అవసరమైతే ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థలకు బొగ్గు సరఫరా నిలిపివేసేలా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి భవిష్యత్తు యువ కార్మికుల చేతుల్లోనే ఉందని, వారికి యూనియన్‌లో ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ బాధ్యతలు, నాయకత్వ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ప్రతి గని, ప్రతి విభాగంలో యువ కార్మికులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలను బలోపేతం చేస్తామన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు గనుల ఏర్పాటుకు యాజమాన్యం చొరవ చూపాలని, వేలం ప్రక్రియలో చురుగ్గా పాల్గొని కొత్త గనులను దక్కించుకోవాలని కోరారు. తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు సంస్థ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు



విస్తరిస్తాయని పేర్కొన్నారు. 12వ వేజ్ బోర్డుకు సంబంధించి చాప్టర్ ఆఫ్ డిమాండ్స్ రూపొందించి, 2026 డిసెంబర్ 30వ తేదీలోపు కోల్ ఇండియాకు యూనియన్ తరఫున డిమాండ్లు, ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉన్నందున సింగరేణి కార్మికులందరూ తమ అదనపు, నూతన డిమాండ్లు, విలువైన సలహాలు, సూచనలను ఏఐటీయూసీ నాయకుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. వేతనాలు, అలవెన్సులు, ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ భద్రతతో పాటు ఇతర హక్కులు మరింత మెరుగుపడేలా డిమాండ్ల రూపకల్పనలో ప్రతి కార్మికుడి అభిప్రాయం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా, సీఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, జిల్లా సెక్రటరీ అఫ్రోజ్ ఖాన్, అధికార ప్రతినిధి రాజ్ కుమార్, ఫిట్ సెక్రటరీ జిల్లాల రవి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సాయిరాజ్, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, నాయకులు గజ్జి రమేష్, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, ఓదెలు, నారాయణ, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగ అనుమతి పత్రాలు ఇవ్వాలి

సింగరేణిలో తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించాలి
టిబిజికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి వ్యాప్తంగా కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న డిపెండెంట్ అభ్యర్థులందరికీ వెంటనే ఉద్యోగ అనుమతి పత్రాలు జారీ చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ, కారుణ్య నియామకాల ద్వారా ఎంపికైన కార్మికుల పిల్లలకు సకాలంలో ఉద్యోగాలు కల్పించకపోవడంతో వారు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చేసిన పోరాటాలతో పాటు, బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు సింగరేణిలో జరిగినట్లు ఆరోపిస్తున్న కుంభకోణాలపై పీపీఈటీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో గత మార్చి నెలలో మంచిర్యాల కేంద్రంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా 312 మంది డిపెండెంట్లకు ఉద్యోగ పత్రాలు అందించారని తెలిపారు. అయితే అప్పటి నుంచి సుమారు ఏడు నెలలు గడుస్తున్నా మరో 250 నుంచి 270 మంది వరకు ఉద్యోగ అనుమతి పత్రాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఈ విషయంపై స్పందించకపోవడం విచారకరమన్నారు. గతంలో సింగరేణి జీఎం కార్యాలయాల నుంచే ఉద్యోగ అనుమతి పత్రాలు అందజేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిపెండెంట్లను ప్రభుత్వ పెద్దల వద్దకు తీసుకెళ్లి ఉద్యోగ పత్రాలు అందించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందని ఘాటుగా ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న అభ్యర్థులందరికీ తక్షణమే ఉద్యోగ అనుమతి పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహించి 100 శాతం ఇన్వాలిడేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చాయని, అయితే ఎన్నికల అనంతరం ఆ హామీలు అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. కొన్ని నెలల తర్వాత నెలకు ఒక మెడికల్ బోర్డు నిర్వహిస్తూ వచ్చిన యాజమాన్యం గత నెలలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో రిఫరల్‌కు వెళ్లిన ఉద్యోగులు, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు, సర్వీసు కాలం ముగింపు దశకు చేరుకుంటున్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైద్య పరీక్షలు, మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులతో పాటు మానసిక ఆందోళనకు గురవుతున్నారని వివరించారు. కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న ఇన్వాలిడేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి





విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చేపట్టిన అభివృద్ధి, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం సందర్శించారు. విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వంటగది, భోజనశాల, అదనంగా నిర్మిస్తున్న తరగతి గదుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన విద్యతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపట్టిన అభివృద్ధి, నిర్మాణ పనులను వేగవంతం చేసి ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

24 కీలక డిమాండ్లపై కుదిరిన ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలి

ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో సింగరేణి యాజమాన్యం జాప్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని సీసీ నరసయ్య భవన్‌లో నిర్వహించిన బెల్లంపల్లి రీజియన్ సంయుక్త మైనింగ్ స్టాఫ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటాల ద్వారా 24 కీలక డిమాండ్లపై ఒప్పందాలు సాధించామని, వాటిని తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య మాట్లాడుతూ, మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. భూగర్భ గనుల్లో పనిచేయడానికి అనర్హులైన ఉద్యోగులకు కుదిరిన ఒప్పందాల ప్రకారం ఉపరితల విభాగంలో తగిన ఉద్యోగాలు కల్పించాలని, ఓవర్‌మెన్, జూనియర్ మైనింగ్ ఇంజినీర్ల పదోన్నతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఉద్యోగులకు నిబంధనల ప్రకారం నిరభ్యంతర పత్రాలు (ఎన్‌ఓసీలు) జారీ చేయాలని, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ మైనింగ్ సర్టిఫికెట్లు పొందిన ఉద్యోగులకు వారి అర్హతలు, నిబంధనల మేరకు ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో పదోన్నతులు కల్పించాలని స్పష్టం చేశారు. మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులను వారి అర్హతలు, విధులకు సంబంధం లేని ఇతర పనులకు వినియోగించరాదని, భూగర్భ, ఉపరితల గనుల్లో పనిచేసే జ్యూరిస్డిక్షన్ ఇన్‌స్పెక్టర్ల విధుల పరిధిని స్పష్టంగా నిర్ధారించాలని కోరారు. వివిధ కారణాలతో నిలిపివేసిన లేదా కోత విధించిన ఇంక్రిమెంట్లను సమీక్షించి అర్హులైన ఉద్యోగులకు తిరిగి మంజూరు చేయాలని, విద్యార్హతలు కలిగిన కార్మికులకు మైనింగ్ సూపర్‌వైజరీ స్టాఫ్‌గా పనిచేసేందుకు అవసరమైన శిక్షణ, తగిన అవకాశాలు కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఇప్పటికే 24 కీలక డిమాండ్లపై కుదిరిన ఒప్పందాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతోపాటు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి కాలపరిమితితో పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కులను పరిరక్షిస్తూ వారి అర్హతలకు తగిన పదోన్నతులు, విధి నిర్వహణకు అనుకూలమైన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, బెల్లంపల్లి మైనింగ్ స్టాఫ్ సెక్రటరీ రాజేశ్వరరావు, రీజియన్ సెక్రటరీ రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ అడ్డూ శ్రీనివాస్, ఏరియా సెక్రటరీ బాలకృష్ణ, జిల్లా సెక్రటరీ అఫ్రోజ్ ఖాన్, అధికార ప్రతినిధి రాజ్ కుమార్‌తో పాటు మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియాలకు చెందిన మైనింగ్ స్టాఫ్ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



లక్షెట్టిపేట ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా 31 సంవత్సరాలు సేవలు అందిస్తూ గత నెలలో పదవి విరమణ పొందిన దమ్ము ఇందిర రాజన్న ను సోమవారం రోజున రేండ్ల గూడ గ్రామంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీపీ ఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, నిర్మల్ జిల్లా డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి శ్రీ రామలింగయ్య, తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దేవి రాజం,రేండ్లగూడ మాజీ ఎంపీటీసీ దాముక కరుణాకర్ మమత, మాజీ ఉపసర్పంచ్ ప్రస్తుత వార్డు సభ్యులు దాముక రాజ రత్నం, మాజీ సిడిపిఓ లక్షెట్టిపేట్ లక్ష్మీకళావతి, ఎంపీడీఓ ఆఫీస్ భీంపూర్ మండలం సూపరిండెంట్ సరళ గ్రామ పెద్దలు దాముక జాన్, సంజీవరావు, అర్జున్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

జాఫర్ నగర్ డ్రైనేజీ సమస్యపై కలెక్టర్‌ను కలిసిన ఎంఐఎం నాయకులు

150 కుటుంబాలకు న్యాయం చేయాలి..



మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52వ డివిజన్ జాఫర్ నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించి సుమారు 150 కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ ఎంఐఎం మంచిర్యాల టౌన్ అధ్యక్షుడు మహమ్మద్ షకీర్ అహ్మద్, జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ అఫాన్ లు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జాఫర్ నగర్‌లో డ్రైనేజీ అవుట్‌లెట్ లేకపోవడంతో సుమారు 150 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గతంలో కూడా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ, అదే ప్రాంతంలో ప్లాట్ల అభివృద్ధి, విక్రయాలు కొనసాగడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రియల్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొంటూ, ప్రజల సమస్యల కంటే రియల్టర్ల వ్యాపార ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి సంబంధిత భూమి, లేఅవుట్‌పై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపించాలని కోరారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా సంబంధిత ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలని సబ్‌రిజిస్ట్రార్‌కు తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా ప్రజల సమస్యలను పరిష్కరించిన తర్వాతే ప్లాట్ల వ్యాపారాలు, రిజిస్ట్రేషన్ల గురించి ఆలోచించాలని స్పష్టం చేశారు. 150 కుటుంబాల ఇబ్బందులను అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఎంఐఎం చూస్తూ ఊరుకోదని, బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు.

ప్రకృతి మిత్ర తెలంగాణకు అహుజా సౌండ్ సిస్టం విరాళం

ఉద్యోగ విరమణ సందర్భంగా రూ.26 వేల విలువైన సౌండ్ సిస్టం అందజేసిన జిల్లా ఫైర్ అధికారి మామిడి భగవాన్ రెడ్డి



మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): ప్రకృతి పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పది జిల్లాల్లో ప్రజలు, యువత, విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి మిత్ర తెలంగాణ కార్యక్రమాలకు ఆకర్షితులై మంచిర్యాల జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ప్రకృతి ప్రేమికుడు మామిడి భగవాన్ రెడ్డి తన వంతు సహకారం అందించారు. తన ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం రాత్రి మంచిర్యాలలోని ఎం. కన్వెన్షన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రూ.26 వేల విలువైన అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన అహుజా సౌండ్ సిస్టంను తన భార్య పద్మతో కలిసి ప్రకృతి మిత్ర తెలంగాణ సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్, ప్రభుత్వ వాల్టా అథారిటీ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్‌కు విరాళంగా అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి హాజరైన అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా మామిడి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పర్యావరణహిత కార్యక్రమాలను ప్రకృతి మిత్ర తెలంగాణ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం, ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించడం అభినందనీయమని కొనియాడారు. ప్రకృతి మిత్ర కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, విరాళం అందించిన మామిడి భగవాన్ రెడ్డి, ఆయన భార్య పద్మతో పాటు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రకృతి పరిణామాల ప్రభావంతో సంభవించే సహజ విపత్తులను తగ్గించేందుకు ప్రతి పౌరుడు ప్రకృతి పరిరక్షణలో భాగస్వామి కావాలని, ప్రతి ఒక్కరూ ప్రకృతి మిత్రులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అగ్నిమాపక శాఖ జిల్లా అధికారులు, రాష్ట్ర హైడ్రా అధికారి ఎస్. శ్రీధర్ రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రవికృష్ణ, మంచిర్యాల జిల్లా స్టేషన్ ఫైర్ అధికారులు, ఎంప్లాయిమెంట్ అధికారి రామగోని సత్యనారాయణ రాయెళ్ల రమేష్ బాబు, దేవనంది శ్రీనివాస్, సూరం మురళి, మనోహర్ రెడ్డి తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, భగవాన్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో జిరాక్స్ కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజల సౌకర్యార్థం ప్రింటింగ్, స్కానింగ్ సేవలూ కల్పించాలి

కలెక్టర్, డీఆర్వోకు సీపీఎం నాయకుల వినతి



ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం ప్రాంగణంలో జిరాక్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు.కలెక్టరేట్‌కు నిత్యం వందలాది మంది ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు వస్తుంటారని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం, ధ్రువపత్రాలు సమర్పించడం, అధికారులకు వినతిపత్రాలు అందజేయడం వంటి పనుల కోసం జిరాక్స్ కాపీలు అవసరమవుతున్నాయని పేర్కొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో జిరాక్స్ సౌకర్యం లేకపోవడంతో బయటకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల సమయం వృథా అవుతోందని వివరించారు.ప్రజల ఇబ్బందులను గుర్తించి కలెక్టరేట్‌లో అందుబాటు ధరలకు జిరాక్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతోపాటు ప్రింటింగ్, స్కానింగ్ సేవలు కూడా కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జె. రాజేందర్, మల్లేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ పాల్గొన్నారు.

ఆటస్థలంలో విద్యుత్ స్తంభాలు తొలగించాలి

విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది

కలెక్టర్‌కు పీడీఎస్‌యూ వినతి



ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆటస్థలంలో మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి పక్కకు ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ కొమురంభీం జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ కె.హరితకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. కళాశాల మైదానం మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటంతో విద్యార్థులు ఆటలు ఆడేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్తంభాల కారణంగా విద్యార్థులకు చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయని, వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో పలుమార్లు సంబంధిత ఏఈఓకు వినతిపత్రాలు అందించినప్పటికీ స్పందన లేదని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని స్తంభాలను మైదానం మధ్య నుంచి తొలగించి పక్కకు మార్చాలని కలెక్టర్‌ను కోరారు. సమస్య పరిష్కరించకపోతే విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనబ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ7 ఆసిఫాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కే సమీర్, జగజంపుల తరుణ్, ఉపాధ్యక్షుడు శివశంకర్, నాయకులు శివప్రసాద్, అరవింద్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి కథనానికి స్పందన.. పంట పొలాన్ని పరిశీలించిన అధికారులు!



నేరడిగొండ, నవంబర్ 02 (ప్రజాజ్యోతి):మండలంలోని కుప్టి గ్రామంలో అడవి పందుల దాడితో తీవ్రంగా నష్టపోయిన రైతు పంట పొలాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్టోబర్ 31న 'ప్రజాజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన "అడవి పందుల బీభత్సం.. చేతికొచ్చిన పంట నేలమట్టం" అనే కథనానికి అధికారులు స్పందించారు.ఈ మేరకు ఆదివారం అటవీశాఖ ఎఫ్‌బీఓ రాజేశ్వరి, వ్యవసాయ శాఖ ఏఈఓ ప్రవంతి తదితరులు బాధిత రైతు నందడపు రాజుకు చెందిన పత్తి పొలాన్ని సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించారు. అడవి పందుల దాడి కారణంగా సుమారు ఎకరం 30 గుంటల మేర పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్న ట్లు గుర్తించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పంట నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుకు తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొ న్నారు. పంట చేతికొచ్చే సమయంలో అడవి పందుల దాడితో తీవ్రంగా నష్టపోయిన రైతుకు అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనతో నైనా న్యాయం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

మహిళా సాధికారతే లక్ష్యంగా వృత్తి విద్యా శిక్షణ

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఫ్యాకల్టీల ఎంపికకు ఇంటర్వ్యూలు



మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): మహిళా సాధికారత, స్వ యం ఉపాధి కల్పనే లక్ష్యంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీల ఎంపిక ప్రక్రియను సోమవారం శ్రీరాం పూర్ ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా మహిళలు, యువతుల కోసం టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ అందిస్తు న్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు వృత్తి నైపుణ్యాలను పెంపొం దించుకొని స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడా ది ప్రారంభించనున్న శిక్షణా తరగతుల్లో నాణ్యమైన బోధన అం దించేందుకు ఆయా కోర్సుల్లో నైపుణ్యం, కనీసం ఏడాది బోధనా అనుభవం, సంబంధిత సర్టిఫికెట్లు కలిగిన అభ్యర్థుల నుంచి దర ఖాస్తులు ఆహ్వానించగా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందాయి. ఈ నేపథ్యంలో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు నిర్వ హించిన ఇంటర్వ్యూల్లో వారి విద్యార్హతలు, అనుభవంతో పాటు గతంలో స్వయంగా కుట్టిన వస్త్రాలు, చేసిన ఎంబ్రాయిడరీ పనుల ను కమిటీ సభ్యులు పరిశీలించారు. ప్రతిభ, అర్హతలు, అనుభవం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి, త్వరలో ప్రారం భం కాను న్న శిక్షణా కార్యక్రమాల్లో కోర్సులకు వచ్చే దరఖాస్తుల సంఖ్యను బట్టి ఫ్యాకల్టీలుగా నియమించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఎస్ఓ టు జీఎం కృష్ణప్రసాద్, డీజీఎం (ఐ ఈడీ) రాజన్న, డీజీఎం (పర్సనల్) అనిల్‌కుమార్, సీనియర్ అకౌం ట్స్ ఆఫీసర్ పద్మ, డిప్యూటీ పీఎం శ్రీకాంత్‌కుమార్ పాల్గొన్నారు.

రాజంపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులివ్వాలి!

కలెక్టర్ గ్రీవెన్స్‌లో సర్పంచ్ బుర్సా పోచయ్య వినతి



ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి రాజంపేట గ్రామ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని రాజంపేట గ్రామ సర్పంచ్ బుర్సా పోచయ్య కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు, అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కేటాయింపు అవసరమని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నిధులు విడుదల చేసి పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

బకాయిదారుల గుర్తింపునకు ప్రత్యేక కార్యాచరణ





ఆసిఫాబాద్, నవంబరు 2 ప్రజా జ్యోతి మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేసి వందశాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ అధికారులతో పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీల అభివృద్ధి, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఆస్తి పన్ను ఆదాయం కీలకమన్నారు. వార్డుల వారీగా క్షేత్రస్థాయిలో పర్యటించి పన్నులు వసూలు చేయాలని బిల్ కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దీర్ఘకాలంగా బకాయిలు చెల్లించని వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర బకాయిదారులను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సీడీఎంఏ పోర్టల్, డిజిటల్ మాధ్యమాల ద్వారా పన్నులు చెల్లించేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నూతన భవనాలు, విలీన ప్రాంతాల్లో ఆస్తి పన్ను మదింపు ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు. వసూళ్లలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, మెప్మా సిబ్బంది, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో దరఖాస్తు.....



బెజ్జూర్ (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణిలో యెగా టీం సభ్యులు సంబంధిత అధికారులకు దరఖాస్తు సమర్పించారు. యువత ఆరోగ్య పరిరక్షణతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకునేందుకు ఓపెన్ జిమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దరఖాస్తుదారులు పేర్కొన్నారు. యువతకు వ్యాయామ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోండ్ర జగ్గాగౌడ్.జిల్లాల సుధాకర్ గౌడ్.యెగా మాస్టర్ జనగాం లక్ష్మాణ్ .ఎలేశ్వరం పురుషోత్తం చారి. బోగ శంకరయ్య.మిర్యాయల పుల్లయ్య. పాల్గొన్నారుద

రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు



మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, సంబంధిత సర్వేయర్లు, అధికారులతో రీ-సర్వే పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రీ-సర్వే కోసం కేటాయించిన ప్రతి గ్రామంలో సర్వే ప్రక్రియకు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన సర్వే పనులు, భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. రీ-సర్వేలో భాగంగా 9(2) నోటీసుల జారీ వరకు అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎలాంటి జాప్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, తమకు కేటాయించిన గ్రామాల్లో రీ-సర్వేకు సంబంధించిన అన్ని అంశాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో వసతుల కొరత

అదనపు గదులు నిర్మించాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్



ఆసిఫాబాద్, నవంబరు 2 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని మారుమూల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ కోరారు. వెలిగి, చౌపనగూడ, బంబార, బాలికల ఆశ్రమ పాఠశాలలతో పాటు శాటిలైట్ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి జాదవ్ అంబాజీకి సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు లేవని, స్నానపు గదులు, మరుగుదొడ్ల కొరత ఉందని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసినా, అవసరమైన వసతుల కల్పనపై నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. అధికారులు స్పందించి అదనపు గదులు నిర్మించడంతో పాటు మరుగుదొడ్లు, స్నానపు గదుల సంఖ్య పెంచాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకుడు వల్లూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ సమస్యలపై డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ పోరుబాట

రోడ్లు, వంతెనలు లేక ప్రజలకు తప్పని ఇబ్బందులు

ప్రజావాణిలో ఎంపీడీ వో కు వినతిపత్రం



ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ మండల కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని సోనాపూర్, రోహిణిగూడ, కనర్గం, పాటగూడ, ఎనోలి తదితర గ్రామాల్లో రహదారుల సౌకర్యం సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. అలాగే బంబారా, కొస్తాల, పిప్పర్‌గోంది గ్రామాల్లో వంతెనలు లేక రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కొరతతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించాలని కోరారు. రహదారులు, వంతెనల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టి ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి దుర్గం నిఖిల్, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు దుర్గం సందీప్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ సవంబర్ 2, ప్రజా జ్యోతి ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన జుమ్మిడి రవీంద్ర ప్రకాష్ తన తండ్రి పేరిట గల పట్టా భూమిని తమకు తెలియకుండా ఇతరులు పట్టా మార్పు చేసుకున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం నంబాల గ్రామానికి చెందిన రత్నం శాంత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం రాంపూర్ గ్రామానికి చెందిన డోంగ్రే రాజేంద్రప్రసాద్ తన పట్టా భూమి భూభారతిలో "మిస్సింగ్" అని వస్తున్నందున, సవరించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండల కేంద్రానికి చెందిన షఫీ ముబారక్ తన మైనారిటీ గురుకులంలో డిప్యూటీ వార్డెన్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణం పోచమ్మ బస్తీకి చెందిన దుర్గం మొండి తన భూమిలో ఇతరులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం రాస్పెల్లి



గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు ఉన్న రోడ్డుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ యు మండల కేంద్రానికి చెందిన చిట్యాల రాజమణి తనకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వాచ్ మెన్ పోస్టు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన యుముల మల్లయ్య తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

అక్కపెల్లి గూడ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కరీంనగర్ బృందం



జన్నారం,నవంబర్2 (ప్రజాజ్యోతి) జన్నారం మండల కేంద్రంలోని అక్కపెల్లి గూడ ప్రాథమిక పాఠశాలను కరీంనగర్ జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, జీసీడీవో ఉమారాణి, మండల విద్యాధికారి జయప్రద, వాసవి తదితర సెక్టోరియల్ ఆఫీసర్లు, వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సందర్శించారు.ఉమ్మడి రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో అత్యధికంగా 486 మంది విద్యార్థులు ఉండటంతో ఈ పాఠశాలను వారు సందర్శించారు.పాఠశాలను ప్రశంసిస్తూ వారు సలహాలు, సూచనలు అందజేశారు. పాఠశాలను సందర్శించిన బృందానికి మండల విద్యాధికారి బానవత్ రాజేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, అంకం కరుణ, అజ్మీర రమేష్, కణాక మౌనిక, కొంత మంజుల, నెమలికొండ కృష్ణ, విద్యా వాలంటీర్లు, ఏఏపీసీ చైర్మన్ రమాదేవి ధన్యవాదాలు తెలిపారు.

సింగరేణికి జాతీయస్థాయిలో మరో ఘనత







ఐదు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

ఉత్తమ పనితీరుతో అవార్డులు అందుకున్న సింగరేణి..

కార్మికులకు సీఎండీ అభినందనలు

మరిన్ని గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించేలా కృషి చేయాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రశంసలు

మంచిర్యాల, 2, నవంబర్ (ప్రజాజ్యోతి): జాతీయ స్థాయిలో సింగరేణి కాలరీస్ కంపెనీ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఉత్తమ మైనింగ్ పద్ధతుల అమలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, కార్మికుల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తున్న సింగరేణి సంస్థకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐదు బొగ్గు గనులకు ప్రతిష్టాత్మకమైన ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు లభించాయి. సోమవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్‌లో నిర్వహించిన జాతీయస్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి ఈ అవార్డులను అందుకున్నారు.

ఐదు గనులకు అరుదైన గుర్తింపు

ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు సాధించిన గనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆర్‌కేఎన్‌టీ, ఆర్‌కే-6 ఇంక్లైన్, సత్తుపల్లి ఏరియాలోని జేవీఆర్ ఓసీ-2, బెల్లంపల్లి ఏరియాలోని ఖైరీగూడ ఓసీ, రామగుండం-3 ఏరియాకు చెందిన ఆర్‌జీఓసీ-1 గనులు ఉన్నాయి. ఒకేసారి ఐదు గనులు జాతీయస్థాయి గుర్తింపు పొందడం సింగరేణి సంస్థకు గర్వకారణంగా నిలిచింది.

84 అంశాల ప్రాతిపదికన మూల్యాంకనం

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతీ ఏడాది దేశంలోని అత్యుత్తమ బొగ్గు గనులకు స్టార్ రేటింగ్ ప్రకటిస్తుంది. గనుల పనితీరు, భద్రతా చర్యలు, నిర్వహణ, కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాలు తదితర 84 అంశాలను ప్రాతిపదికగా తీసుకొని మూల్యాంకనం నిర్వహిస్తారు. కేంద్ర బొగ్గు శాఖకు చెందిన పరిశీలక బృందాలు గనులను ప్రత్యక్షంగా సందర్శించి ఆయా అంశాలపై పరిశీలన జరుపుతాయి. ప్రాథమిక మూల్యాంకనం అనంతరం అత్యుత్తమ గనులను ఎంపిక చేసి, మరో కమిటీ ద్వారా తుది పరిశీలన నిర్వహిస్తారు. మొత్తం 100 మార్కులకు గాను 91కు పైగా మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ప్రకటిస్తారు.

కార్మికుల కృషికి దక్కిన గుర్తింపు

గనుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, ఆధునిక ఉత్పత్తి సాంకేతికతలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించడం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు సాధించిన గనుల యాజమాన్యాలతో పాటు కార్మికులు, అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించేలా సమష్టిగా కృషి చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

భట్టి విక్రమార్క అభినందనలు

సింగరేణిలో ఐదు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని గనులు జాతీయస్థాయి ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ అవార్డుల కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సనోజ్ కుమార్ ఝా, కోల్ కంప్ట్రోలర్ సతీష్ కుమార్, కోల్ ఇండియా సీఎండీ సాయిరాం, సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కే. వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, రామగుండం-3 ఏరియా జీఎం ఎస్. మధుసూదన్, శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా ఏజీఎం నరేందర్, సత్తుపల్లి జేవీఆర్ ఓసీ-2 మేనేజర్ రాజేశ్వర్, ఆర్‌కే న్యూటెక్ మేనేజర్ కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన శ్రీరాంపూర్ ఏరియా



5 స్టార్ రేటింగ్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఆర్‌కే -ఎన్‌టీ భూగర్భ గని.. మరో గని ఆర్‌కే-6కు కూడా 5 స్టార్ రేటింగ్

మంచిర్యాల, 2,నవంబర్ (ప్రజా జ్యోతి): కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ 2024-25 సంవత్సరానికి ప్రకటించిన ప్రతిష్టాత్మక స్టార్ రేటింగ్‌లో సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఏరియాకు చెందిన రెండు భూగర్భ గనులు అత్యున్నతమైన 5 స్టార్ రేటింగ్ సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాయి. ఇందులో ఆర్‌కే-ఎన్‌టీ భూగర్భ గని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచి శ్రీరాంపూర్ ఏరియా కీర్తిని జాతీయ స్థాయిలో చాటగా, ఆర్‌కే-6 భూగర్భ గని కూడా 5 స్టార్ రేటింగ్ సాధించింది. బొగ్గు ఉత్పత్తి, భద్రత, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, గని నిర్వహణ ప్రమాణాలు తదితర అంశాల్లో కనబరిచిన అత్యుత్తమ ప్రతిభకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అవార్డులను స్వీకరించారు. ఒకే ఏరియాకు చెందిన రెండు భూగర్భ గనులు జాతీయ స్థాయిలో అత్యున్నత 5 స్టార్ రేటింగ్ సాధించడం, అందులో ఆర్‌కే-ఎన్‌టీ గని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం శ్రీరాంపూర్ ఏరియాకు గర్వకారణంగా నిలిచింది. సింగరేణి వర్గాల్లో ఈ విజయంపై హర్షం వ్యక్తమవుతోంది.

నూతన ఎంపీడీవోకు సర్పంచుల సన్మానం

మండల అభివృద్ధికి సహకరించాలని వినతి..

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తానన్న సాయిరాం



కేరమేరి నవంబర్ 2 ప్రజా జ్యోతి కెరమెరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సాయిరాంను మండలంలోని సర్పంచులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో ఆయనకు శాలువా కప్పి, పూలమాలతో అభినందనలు తెలిపారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ మండలంలో గత కొంతకాలంగా ఎంపీడీవో లేకపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. నూతన అధికారి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఎంపీడీవో సాయిరాం మాట్లాడుతూ మండలంలోని గ్రామాల సమస్యలను గుర్తించి పరిష్కారానికి ప్రాధాన్యమిస్తానని చెప్పారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ ఉత్సవ సమితి కార్యవర్గ విషయంలో సమన్వయంతో మునుముందు చర్యలు తీసుకుంటాం

ప్రస్తుత బాధ్యతలు చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్ లకే అప్పగింత

అల్లాడి వెంకటేశ్వర్లు వెల్లడి



ఖానాపూర్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి) పట్టణ హిందూ ఉత్సవ సమితి బాధ్యతలను మున్సిపల్ చైర్‌పర్సన్ అంక మౌనిక మహేందర్‌కు అప్పగిస్తున్నట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆల్లాడి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనం ఆవరణలో ఇరు వర్గాల నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. హిందూ ఉత్సవ సమితి ఎన్నిక విషయంలో సమన్వయంతో ముందుకు వెళ్తామన్నారు ఈ నెల 4, 5 తేదీల్లో వేర్వేరుగా నిర్వహించాల్సిన సమావేశాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో అందరి అభిప్రాయాల మేరకు సరైన నిర్ణయం తీసుకుంటామని అన్నారు గత కొన్ని రోజులుగా జరుగుతున్న జరుగుతున్న పలు వర్గాల సమావేశాలకు తెరపడింది ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కౌన్సిలర్ పోలంపల్లి రమేష్, నాయకులు కొత్తపల్లి సురేష్, ఉత్సవ సమితి మాజీ కార్యదర్శి శెట్టి శ్యామ్ మోహన్ రావు బిజెపి నాయకులు పడాల రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులుద్యావతి రాజేశ్వర్, హిందూ ఉత్సవ సమితి చెందిన నాయకులు తుమ్మనపల్లి లక్ష్మణ్,ఎడ్ల రాజేశ్వర్, గోడ పురం సందీప్ బుర్రరమేష్ గౌడ్, రాపల్లి రాజు, న్యాయవాద సంఘ నాయకులు మట్టేరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బోరింగ్ మరమ్మతులు చేపట్టిన కౌన్సిలర్

ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

సిబ్బందితో కలిసి పనుల్లో పాల్గొన్న జాడి వినోద్ కుమార్



ఆసిఫాబాద్ నవంబర్ 2 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని జనకాపూర్ 1వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ చర్యలు చేపట్టారు. వార్డులోని బోరింగ్‌లో ఏర్పడిన సమస్యను గుర్తించి మున్సిపల్ సిబ్బందితో కలిసి మరమ్మతు పనులు చేపట్టారు. స్వయంగా పనుల వద్ద ఉండి మరమ్మతులను దగ్గరుండి చేయించారు. వార్డులోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా బోరింగ్ మరమ్మతు పనులను చేపట్టినట్లు తెలిపారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా వార్డులో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి..

సర్పంచ్ ఆనందరావు



కెరమెరి నవంబర్ 2 ప్రజా జ్యోతి గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సాయిరాం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పురోగతి, నూతనంగా చేపట్టాల్సిన పనులు, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే వి.బి.జి. రామ్ జీ ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేసి కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా చూడాలని కోరారు. కెరమెరి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అధికారుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్, మెట్టపిప్రి సర్పంచ్ కొద్దు కారోబార్ గడ్డల వెంకన్న, పెందోర్ శ్రీనివాస్, దందు సోనాజీ,జంగు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వీడాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2,(ప్రజా జ్యోతి) జిల్లాలో తాగునీటి సరఫరా కు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో వివిధ శాఖల అధికా రులతో తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ పనులు, మోటార్లు, పైప్‌లైన్‌ల మర మ్మతులు, బోర్ల ఏర్పాటు, యాసంగి సాగు నీటి వనరు లు, విద్యుత్ సరఫరా, నీటి సంరక్షణ తదితర కీలక అం శాలపై ఆయన సుదీర్ఘ సమీ క్షా సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆ యా ప్రాంతాల్లో తాగునీటికి సంబంధించి తలెత్తుతున్న సమస్యలను వెంటనే పరి ష్కరించాలని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ నీటి సర ఫరాలో భాగంగా పెండింగ్ లో ఉన్న అంచనాలను త్వ రగా పూర్తి చేసి టెండర్ ప్రక్రి యను వేగవంతం చేయాల ని అధికారులను ఆదేశించా రు. నిషాన్ ఘాట్ తదితర ప్రాంతాలలో పాడైపోయిన బోర్లను వెంటనే బాగుచే యించాలని, విద్యుత్ కనెక్ష న్లు లేని చోట ప్రత్యామ్నాయంగా చేతి పంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తాగునీటి పథకాల నిర్వాహణలో అలసత్వం వ హిస్తే చర్యలు తప్పవని హె చ్చరించారు. ఎస్సారెస్పీ పరిధిలోని పెండింగ్ ప్రతిపాద నలు, ఇంట్రా కింద హౌజ్ కనెక్షన్లకు సంబంధించిన ప్ర పోజల్స్‌ను లైన్ ఎస్టిమేట్, కాంపోనెంట్స్ వివరాలతో అత్యంత సమగ్రంగా తయా రు చేయాలని ఆదేశించారు. లో–ఈల్డ్ సీజనల్ బోర్ వెల్స్‌పై దృష్టి సారించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై, అక్ర మ బోర్‌వెల్స్‌పై తగిన చర్య లు తీసుకోవాలని స్పష్టం చే శారు. యాసంగి (రబీ) సా గుకు సంబంధించి రైతుల వారీగా ఇరిగేషన్ సోర్సెస్ వి వరాలను సేకరించి, సాగు నీటి ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. బోర్లు, బావు లు, ఎత్తిపోతల పథకాల ప నితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. మరోవైపు, విద్యుత్, వ్యవసాయ, ఉపాధి హామీ, ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పెండింగ్‌లో ఉన్న పనులు, లక్ష్యాల సాధనపై సమీక్షించారు. గ్రామాల్లో వి ద్యుత్ సరఫరా తీరు, ఏ గ్రా మంలో విద్యుత్ లైట్లు వెలు గుతున్నాయో స్పష్టమైన ఫో టోలతో కూడిన సైన్ రిపో ర్టులను తక్షణమే అందజే యాలని ఆదేశించారు. నవంబర్ చివరి నాటికి ఫార్మ్ పాండ్లు, కమ్యూనిటీ, ఇండి విద్యువ ల్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు, సోక్ పిట్ల నిర్మా ణాలు వంద శాతం పూర్తి కావాలని హెచ్చరించారు. ఫా రెస్ట్, కమ్యూనిటీ, ఇరిగేషన్ భూముల్లో తగిన స్థలాలను సేకరించి బోర్ వెల్స్ రీచార్జ్ నిర్మాణాలు, సర్కులేషన్ ట్యాంకులు, కాంటూర్ ట్రెంచ్‌ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాలను అధికారులు సమన్వయం తో పనిచేసి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని తేల్చి చెప్పారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రూ, ఎస్. రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, డీఆర్డీవో రవీందర్ రాథోడ్, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రవణ్ కుమా ర్, ఇరిగేషన్ ఈఈ భీమ్ రా వు, భూగర్భజల శాఖ ఏడీ సతీష్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రా మారావు, డిపిఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగ దీశ్వర్ గౌడ్, ఉద్యానవన శా ఖ అధికారి సందీప్, ఇతర జిల్లా స్థా యి అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

తాసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన రైతులు

తలమడుగు, నవంబర్ 2, (ప్రజా జ్యోతి) తలమడుగు మండలం ను కరువు ప్రాంతంగా ప్రఖటిం చాలని రైతులు డిమాండ్ చేశారు.అదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట తలమ డుగు మండల రైతులు ధర్నా చేపట్టారు. తలమడుగు మండలాన్ని కరువు మండ లంగా ప్రకటించాలని ప్రధానంగా రైతులు డిమాండ్ చేశారు. అదిలా బాద్ జిల్లాలోని అన్ని 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఒకతలమడుగు మండలాన్ని ప్రకటించకపో వడం శోచనీయం అనిరైతులు ఆందోళన చేపట్టారు. ఇటీవల తలమడు గు మండలానికి చెందిన ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకోవడం ప్రభుత్వం వాటి మరణాన్ని కూడా నిర్లక్ష్యంగా చూస్తుంద ని రైతు లు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, మండల వ్యవసాయ శాఖ రైతులకు హామీ ఇచ్చేవరకు దారినుంచి లేచేది లేదని భీష్మిం చుకొని బైటాయించారు. తలమడుగు మండల కేంద్రంలో స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట బై ఠాయించి ప్రభుత్వా నికి వ్యతి రేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం జిల్లా అధికారుల హామీ మే రకు నిరసన విరమించారు.

మహిళలకు డిజిటల్ నైపుణ్య శిక్షణ

పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షిషా





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2,(ప్రజా జ్యోతి) మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం గా జిల్లాలో సరికొత్త కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు. 'బేటి బచావో– బేటి పఢా వో' పథకంలో భాగం గా, 'కళా అకాడమీ' సహకారం తో జిల్లా యంత్రాంగం ఆధ్వ ర్యంలో చేపట్టిన డిజిటల్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పో స్టర్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో ఆవి ష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల కు ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థి కంగా నిలదొక్కుకు నేలా చేయడమే ఈ శిక్షణా కార్యక్ర మ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తొలి విడతగా 50 మంది మహిళలకు పరిశ్రమలకు సరిపడే డిజిటల్ నైపు ణ్యాలలో ప్రత్యేక శిక్షణ ఇ వ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు భవిష్య త్తులో ఉపాధి పొందడమే కాకుండా, మెరుగైన జీవనో పాధిని సృష్టించుకోవడానికి సులభతర మార్గాలు ఏర్ప డతాయని పేర్కొన్నారు. "నైపుణ్యం కలిగిన మహిళలు.. బలమైన కుటుంబా లు ప్రగతిశీల అదిలాబాద్" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి బ్యాచ్ శిక్షణ త్వరలో ప్రారంభంకానుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్. ఎస్. చిత్రూ, ఎస్.రాజేశ్వర్, జిల్లా మహిళ సంక్షేమ శాఖ అధి కారి మిల్కా నిర్వాహకులు వైష్ణవి, రోషన్, ఇతర అధికా రులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో నేరాల నియంత్రణకు కొత్త ఐపీఎస్ అధికారిని నియమించాలి



మంచిర్యాల, 2,నవంబర్ (ప్రజా జ్యోతి):మంచిర్యాలలో ఇటీవల చోటుచేసుకుంటున్న దాడులు, పెరుగుతున్న నేరాల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మంచిర్యాలకు కొత్త ఐపీఎస్ అధికారిని నియమించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్వీ మధుసూదనాచారి ఆధ్వర్యంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ డీజీపీని కలిసి జిల్లాలో నెలకొన్న పరిస్థితులను వివరించారు. మంచిర్యాలలో వరుసగా చోటుచేసుకుంటున్న దాడులు, నేరాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజలకు భద్రతాభావం కల్పించేందుకు సమర్థవంతమైన ఐపీఎస్ అధికారిని నియమించి నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

మూడో విడత అక్రిడిటేషన్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవాలి

జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



మంచిర్యాల, 2,నవంబర్ (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లాలో మూడో విడత మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందించాలని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.జిల్లాలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరంతరం బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు మూడో విడత అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, విధి నిర్వహణలో అధికారిక గుర్తింపునకు అక్రిడిటేషన్ కార్డులు ఎంతో కీలకమని తెలిపారు.ముఖ్యంగా త్వరలో రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల హెల్త్ కార్డుల పునరుద్ధరణకు కార్యాచరణ చేపడుతున్న నేపథ్యంలో, వాటి మంజూరుకు అక్రిడిటేషన్ కార్డు ప్రామాణికంగా ఉండనుందని వివరించారు. జిల్లాలో మూడో విడత కార్డుల జారీలో జాప్యం జరిగితే అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు వైద్య సదుపాయాన్ని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే మొదటి రెండు విడతల్లో మిగిలిపోయిన అర్హుల దరఖాస్తులు పరిశీలన దశలో ఉన్నందున జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వీలైనంత త్వరగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా మూడో విడత గుర్తింపు కార్డులను త్వరితగతిన మంజూరు చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అగవెల్లి రమేష్, దాగ సత్యం, పి. సురేష్ కుమార్, జి. నవీన్ కుమార్, ఆర్. సదానందం తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి







అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2, ప్రజా జ్యోతి ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలించి, ని ర్దిష్ట గడువులోగా పరిష్కా రించాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా అధికారులను ఆదే శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహి స్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.సోమవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కా ర్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్ర జల నుంచి స్వయంగా అర్జీ లను స్వీకరించారు. ఇందిర మ్మ ఇళ్లు, పింఛన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి తదితర అంశాలకు సంబం ధించి కలెక్టరేట్ స్థాయిలో 64, మండల స్థాయిలో 52 ఫిర్యాదులు అందినట్లు తెలి పారు.అందిన ప్రతి ఫిర్యాదు పై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని, శా ఖల మధ్య సమన్వయంతో సమస్యలను పరిష్కరించా లని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, త హసీల్దార్లు, ఇతర శాఖల అ ధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుల పరి ష్కారానికి చర్యలు చేపట్టా లన్నారు. తీసుకున్న చర్యలు, పరిష్కార వివరాలను నిర్ణీత గడువులోగా ప్రజావా ణి పోర్టల్‌లో నమోదు చే యాలని ఆదేశించారు.ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరి గే పరిస్థితి ఉండకూడదని, సమస్యల మూలాలను గు ర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయు తంగా విధులు నిర్వర్తించా లని సూచించారు.బోరజ్ మండలం మాండగడ గ్రా మంలో ఎన్నో ఏళ్లుగా పెం డింగ్‌లో ఉన్న వంతెన నిర్మా ణం, స్థానిక పాఠశాలకు అ దనపు షెడ్డు నిర్మాణ పను లు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొ ర వతో పూర్తయ్యాయి. వం తెన నిర్మాణంతో గ్రామస్థుల రాకపోకల కష్టాలు తీరగా, పాఠశాలలో అదనపు షెడ్డు ఏర్పాటు కావడంతో విద్యా ర్థులకు మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. గ్రామ స మస్యలపై సానుకూలంగా స్పందించి, నిధులు మంజూ రు చేసి పనులు పూర్తి చే యించిన కలెక్టర్‌కు గ్రామస్థు లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పం చ్ బాధ రవీందర్, ఉప స ర్పంచ్ మామిడి వెంకటరెడ్డి, గ్రామ పెద్ద నర్రా విఠల్ తది తరులు కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. అనంత రం భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకు ని నిర్వహించే జనజాతీయ గౌరవ దివస్ వేడుకలను జి ల్లావ్యాప్తంగా విజయవంతం గా నిర్వహించాలని జిల్లా క లెక్టర్ అధికారులకు పిలుపు నిచ్చారు.సోమవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో జనజాతీయ గౌరవ దివస్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, కార్యక్రమాల షె డ్యూల్‌ను ఆయన విడుదల చేశారు. నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే ఈ వేడుకల్లో భాగంగా గిరిజనుల సంస్కృతి, సంప్ర దాయాలు, స్వాతంత్ర్య పో రాటంలో వారు చేసిన త్యా గాలు, ప్రభుత్వ సంక్షేమ ప థకాలపై ప్రజలకు అవగా హన కల్పించాలని సూచిం చారు.పాఠశాలలు, కళాశా లలు, గిరిజన సంక్షేమ వస తి గృహాల్లో విద్యార్థులకు చి త్రలేఖనం, వ్యాసరచన, ఉ పన్యాస, సాంస్కృతిక పో టీలు నిర్వహించాలని వి ద్యా, గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖల అధికారుల ను ఆదేశించారు. అన్ని శాఖ లు సమన్వయంతో పనిచే స్తూ ఉత్సవాలను విజయ వంతం చేయాలని సూ చించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ రాజేశ్వర్, జెడ్పీ సీఈవో రవి, డీఆర్డీఏ అధి కారి రవీందర్ రాథోడ్, వివి ధ శాఖల జిల్లా అధికారు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఎఫ్ఎస్ఐ ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2,(ప్రజా జ్యోతి) బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగా ల్లో యువతకు ఉపాధి అవ కాశాలు కల్పించేందుకు టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించే 30 రోజుల ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రుతో కలిసి బీఎఫ్ఎస్ఐ ఉచిత శిక్షణా కార్యక్రమానికి సం బంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏదైనా డిగ్రీ పూర్తి చేసి, 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హుల ని తెలిపారు. నవంబర్ 3 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారం భమవుతుందని, నవంబర్ 7 చివరి తేదీగా నిర్ణయించి నట్లు వెల్ల డించారు. నవంబర్ 9 నుంచి శిక్షణా బ్యాచ్ ప్రారంభం కానుండగా నవంబర్ 10న ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించను న్నట్లు వివరించారు. స్థానిక టీటీడీసీ, డీఆర్డీఏ శిక్షణా కేంద్రంలోని టాస్క్ ప్రాంతీయ కేంద్రంలో తరగతులు నిర్వహించనున్నట్లు తెలి పారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించడం తో పాటు, సంబంధిత రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్లేస్‌మెంట్ సహాయం కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు 7989733351 నంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు జిల్లా టాస్క్ మేనేజర్‌గా బాధ్యత లు స్వీకరించిన రాకేష్ జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీ శ్వర్ రావు, టాస్క్ మేనేజర్ రాకేష్, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్ష కురాలు నలంద ప్రియ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు

ఉట్నూర్, నవంబర్ 2,(ప్రజా జ్యోతి) ప్రతి సోమవారం నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే లా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అధికారులను ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండ లాల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఆయన స్వీక రించి, సంబంధిత శాఖల అధికారులకు పరిశీలించి తగి న చర్యలు తీసుకోవాలని సూచించారు. జైనూర్ మం డలం జాడు గూడ గ్రామా నికి చెందిన మోతిరం తనకి బావి మరియు టెంట్ హౌస్ మంజూరు కల్పించాలని, వాంకిడి మండలం దేహెగాం గ్రామానికి చెందిన సిడం చిత్రు తనకి ఏదైనా ట్రాక్టర్ ఇప్పించమని, నార్నూర్ మండలం చేతగూడ గ్రామా నికి చెందిన హరిచంద్ తన కి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కల్పించాలని, తలమడుగు మండలం భీంపూర్ భూ




మారెడ్డి పట్టా మంజూరు కొరకు దరఖాస్తు అందజేసా రు,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరో సా, స్వయం ఉపాధి పథ కాల లబ్ధి, వ్యవసాయ, రెవె న్యూ శాఖలకు సంబంధించి న సమస్యల పరిష్కారం తదితర అంశాలపై తమ వినతిపత్రాలను సమర్పించారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మధుర హాస్పిటల్, ఎన్జీవో కాలనీ కాగజ్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వేనెంబర్:144)1 బోరిగాం శివార్ లో నాలాను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు చేపట్టాలి








Kagaznagar Division Prajavani Acknowledgment

Grievance ID: DKURB02112600101 Grievance Date: 02-NOV-2026

Citizen Name: Ponna Ramesh Mobile No.: 9966875142

Gist of Grievance: Illegal encroachments beside PWD road near NGO's colony Kagaznagar Mandal

Your Grievance has been forwarded to the Mandal Revenue Office Kagaznagar for resolution. Kindly note the Grievance ID for further reference.

This is a system-generated receipt. No signature required.

"You can track the status using the above grievance ID on the Prajavani portal (prajavani.cgg.gov.in)"

వీరిని సహకరించి అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులపై విచారణ జరిపి బాధ్యులైన అధికారుల పై చర్యలు చర్యలు తీసుకోవాలి

నాలాలను ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్న రమేష్:

నవంబర్2,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్‌నగర్ లో నాలా లను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అక్రమ నిర్మాణాలను చేపడుతున్న వారిపై వీరికి అనుమతి ఇచ్చిన అధికారులపై విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చట్టరీత్య చర్యలు తీసుకొని నాలాలను ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజావాణి ఫిర్యాదులో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నా రమేష్, అనంతరం వారు మాట్లాడుతూ... అక్రమ నిర్మాణాలు తొలగించాలని కాగజ్‌నగర్ ఎంపీడీఓ, ఇరిగేషన్ డిఈఈ, డిటిసిపి అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాలకు సాగుతున్నాయని అన్నారు.మధుర హాస్పిటల్ ప్రక్కన ఎన్జీవో కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్: 144/1 బోరిగాం శివార్ లో ప్రధాననాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.భవిష్యత్తులో కాగజనగర్ పట్టణం లోనికి, ప్రధాన ప్రయాణ మార్గం అయినా రోడ్డుకు అనికొని ఉన్నా ఈ నాలాను కాపాడాలని, నాలాకు ఇరువైపుల ఆక్రమించిన నిర్మానా లను తొలగించాలని , విస్తారంగా వర్షాలు పడినప్పుడు ఆ వర్షపు, నీరు ఏ రకంగా ప్రవహిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఈరోజు ప్రజావాణి ఫిర్యాదుల భాగంగా ప్రభుత్వ ప్రధాన నాలా ప్రభుత్వ భూములను కాపాడాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదులో వినతిపత్రం సమర్పించారు.నాలాకు ఇరువైపులా ఉన్నా, అక్రమ నిర్మాణాలు తొలగించాలని,, ఈ అక్రమ నిర్మాణల విషయంలో, అనుమతి ఇచ్చిన అధికారులపై విచారణ జరిపించి, బాద్యులైన అధికారుల పై అదేవిధంగా అక్రమ నిర్మాణాలుచేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని,నాలాలను, ప్రభుత్వ భూములను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్న రమేష్ అధికారులను సూచించారు.

ఓటరు జాబితా సవరణ పనులను వేగవంతం చేయాలి

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 2,(ప్రజా జ్యోతి) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెం డింగ్‌లో ఉన్న పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతి, ఫారం– 6,7,8 ద రఖాస్తుల పెండింగ్, ఇతర ఎన్నికల సంబంధిత అంశా లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావే శంలో కలెక్ట రేట్ నుంచి కలెక్టర్ రాజర్షి షా, అదనపు క లెక్టర్ ఆర్. ఎస్. చిత్రూ, తదితర అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఫారం–6, 7, 8 దరఖా స్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, ఎస్ ఐ ఆర్‌లో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిం చాలని సూచించారు. అనర్హుల విషయంలో తగిన ఆధారాలతో రికార్డులు భద్రపరచాలన్నారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం జిల్లాలో 74 మందికి మాత్రమే హియరింగ్ నిర్వహించాల్సి ఉందని, మిగిలిన మ్యాపింగ్ తప్పుల ను త్వరలోనే సరిదిద్దుతామని తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో దరఖాస్తులను త్వరలోనే పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో జగదీశ్వర్ రావు, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి నలంద ప్రియ, నాయబ్ తహశీల్దార్ మధు సూదన్, తదితరులు పా ల్గొన్నారు.

ఐటీడీఏ ఉట్నూర్‌లో జనజాతి గౌరవ్ దివస్ పక్వాడా కార్యక్రమాలు ప్రారంభం



ఉట్నూర్, నవంబర్ 2:(ప్రజా జ్యోతి) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవం ధర్తి ఆబా భగ వాన్ బిర్సా ముండా 151వ జయంతిని పురస్కరించుకుని కేం ద గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న జనజాతి గౌరవ్ దివస్ పక్వాడా (నవంబర్ 1 నుండి 15 వరకు) కార్యక్రమాలను ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మక రందు, సోమవారం తన ఛాంబర్‌లో ప్రారం భించారు.ఈ సంద ర్భంగా ప్రాజెక్టు అధికారి బిర్సా ముండా చిత్రపటానికి నివాళు లర్పించి, గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సం స్కృతి, సంప్రదా యాల పరి రక్షణలో బిర్సా ముండా చే సిన పోరాటం, త్యాగాలను స్మరించుకున్నారు.ఈ పక్షో త్సవాల్లో భాగంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర, వారి త్యాగాలు, గిరిజన సంస్కృతి, సంప్రదా యాలు, వారసత్వ సంపద పై పాఠశాలలు, కళాశాలలు గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని, గిరిజన యువతలో చైతన్యం కల్పించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని అధికా రులకు సూచించా రు.ఈ కా ర్యక్రమంలో ఏపీఓ జనరల్ శ్రీ వసంతరావు, ఏపీఓ పీవీ టీజీ శ్రీ భాస్కర్, ఓఎస్డీ శ్రీ రా జ్‌కుమార్, డీడీ శ్రీ అశోక్, ఈ ఈ శ్రీ తానాజీ, డిప్యూటీ ఏఓ శ్రీ చందన్, జేడీఎం నా గభూషణం, డీఈ నవీన్ త దితర ఐటీడీఏ యూనిట్ అ ధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆట స్థలానికి అడ్డంకిగా ఉన్న కరెంట్ స్తంబాలను తొలగించాలి

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు వినతి పత్రం సమర్పణ

పిడిఎస్యు జిల్లా కొమురం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి:



నవంబర్2,సిర్పూర్-టి కానిస్టేన్సి కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో కొన్ని కరెంటు స్తంభాలు మధ్యలో ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ అదేవిధంగా కళాశాల సమస్యపై గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిత కు వినతి పత్రం సమర్పించామని అన్నారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ. జిల్లా కేంద్రంలోని జనకపూర్ లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో కొన్ని కరెంట్ స్తంబాలు మధ్యలో ఉన్నాయి .దీనితో విద్యార్థులు ఆటలాడ టానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.అ స్తంబాలతో విద్యార్థులకు చిన్న చిన్న ప్రమాదాలు జరుగు తున్న పరిస్థితి ఉందని అన్నారు.వర్ష కాలంలో కరెంట్ షాక్ లు కూడా కొట్టె పరిస్థితి ఉంటుంది పై విషయాన్ని అనేక సార్లు సంఘం ఆధ్వర్యం లో ఏఈఓ కు కూడా వినతులు నిర్లక్ష్యంగా వ్యవహరించి స్పందన చేయకుండా పట్టించు కోలేదని అన్నారు. ఆ స్థంబాలను గ్రౌండ్ మధ్యలో నుండి తొలగించి ప్రక్కన నుండి వేయిస్తే పిల్లలకు, ఆట స్థలాలకు ఆటంకం లేకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా కరెంట్ ప్రమాదాలు కూడా విద్యార్థులకు ఉండవని అన్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విద్యార్థుల ఇబ్బందులు కలుగకుండా సమస్యను దృష్టిలో ఉంచుకొని మధ్యలో ఉండే స్థంబాలను తొలగించి ప్రక్క నుండి వేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను కలుపు కొని పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఆసిఫాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.కె సమీర్, జగజంపుల తరుణ్, మండల ఉపాధ్యక్షుడు శివశంకర్, మండల నాయకులు శివప్రసాద్, అరవింద్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి)గొల్లవాడ లో ఓఇంట్లో ప్రవేశించిన నాగు పాము సమాచారం అందిన వెంటనే స్పందించి పట్టుకున్న వాచర్ మనోహర్

సమీప అటవీ ప్రాంతంలో వదిలిన అటవీ శాఖ వాచర్ మనోహర్ ను అభినందించిన ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్

మూగ జీవాలను చంప కుండా ఫారెస్ట్ అధికారు లకు సమాచారం అందించాలి అటవీ రేంజ్ అధికారి శ్రీనివాస్:-



నవంబర్ 2,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని గొల్లవాడలో ఓ ఇంట్లో నాగుపాము ప్రవేశించడంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించిన స్థానికులు, సమాచారం అందిన వెంటనే స్పందించి వెంటనే ఘటన స్థలానికి చేరుకొని చకచక్యంగా నాగుపామును పట్టుకున్న అటవీశాఖ వాచర్ మనోహర్ పట్టుకున్న సర్పాన్ని అటవీ ప్రాంత సమీపంలో విడిచిపెట్టారు. పాములు పట్టుకున్న అటవీశాఖ వాచర్ మనోహర్ ను అభినందించిన ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వన్యప్రాణులు ఆహారాన్ని వెతుక్కుంటూ దారి తప్పి గ్రామాల్లోకి వస్తుంటాయని, అలావచ్చిన మూగజీవాల ను చంపకుండా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై

కాంగ్రెస్ కసరత్తు.. రేసులో ఉన్నది వీరే!

హైదరాబాద్ : తెలంగాణలో నవంబర్ 14తో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సందడి మొదలైంది. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని మూడు స్థానాలను భర్తీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ మాదిగ, బీసీ, ఓసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే అంశంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలువురు నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ పదవుల సందడి మొదలైంది. నవంబర్ 14తో ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పదేళ్ల పాటు పార్టీ కోసం పనిచేసిన నేతలు ఇప్పుడు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మూడు స్థానాల్లో ఒకటి ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ రేసులో దొమ్మాటి సాంబయ్య, నాగరిగారి ప్రీతమ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చారుకొండ వెంకటేష్, కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక ఓసీ కోటాలో బ్రాహ్మణ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వర్గం నుంచి హార్కర వేణుగోపాల్ పేరు ప్రధానంగా వినిపిస్తుండగా.. దయాసాగర్ పేరు కూడా చర్చలో ఉంది.మరోవైపు బీసీ సామాజికవర్గం నుంచి భారీగా ఆశావహులు ఉన్నారు. పద్మశాలి వర్గానికి అవకాశం దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ రేసులో ఈరవత్రి అనిల్, కైలాష్ నేత, సంగీశెట్టి జగదీశ్వర్, జక్కని అనితతో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం నుంచి చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్, లింగం యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మహిళా ప్రాతినిధ్యం కోణంలో సునీత రావు పేరు వినిపిస్తోంది.మొత్తంగా మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సామాజిక సమీకరణాలే కీలకం కానున్నాయి. పదవులు దక్కని నేతలకు ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. అయితే చివరకు కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందనేది ఉత్కంఠగా మారింది

సిటీ మధ్యలో రియల్ జోరు

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తోంది. అయితే ఒకప్పుడు రియల్ ఎస్టేట్‌కు కేంద్ర బిందువైన సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ జోరు కనబరుస్తోంది. పూర్వ వైభం దిశగా వడి వడిగా అడుగులు వేస్తోంది. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఆకాశ హర్మ్యాలు వెలుస్తున్నాయి. ఆకాశాన్ని తాకేలా భవనాలతో అందరి చూపుని ఆకర్షిస్తోంది.దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ముందు వరుసలో ఉంటుంది. నగరం నలుమూలల విస్తరిస్తూ మల్టీనేషనల్ కంపెనీలను ఆకర్షిస్తోంది. అయితే, ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య, నివాస, ఉపాధి కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న సెంట్రల్ హైదరాబాద్ ఇప్పుడు మళ్లీ ఫోకస్‌లోకి వచ్చింది. మళ్లీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తోంది. బషీర్‌బాగ్, సైఫాబాద్ వంటి ప్రాంతాల్లో ఆకాశ హర్మ్యాలు వెలిశాయి. ఎత్తయిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ భవనాలు నిర్మితమవుతున్నాయి. బేగంపేట విమానాశ్రయం తరలింపు, ట్రాఫిక్ సమస్యల వంటి వివిధ కారణాలతో ఈ ప్రాంతం శోభ తగ్గినా.. ప్రస్తుతం పాత భవనాల పునర్నిర్మాణం, పరిశ్రమల భూముల వినియోగంలో మార్పుల ద్వారా సరికొత్త రియల్ ఎస్టేట్ రంగును సంతరించుకుంటోంది. లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, ఆకాశహర్మ్యాల నిర్మాణాలు జోరందుకుంటున్నాయి.నగరంలోని కోర్ సిటీలో ఖాళీ స్థలాల లభ్యత దాదాపు శూన్యం కావడంతో డెవలపర్లు రీ-డెవలప్‌మెంట్ నమూనాపై దృష్టి సారించారు. ఒకప్పుడు ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమలను బయటకు తరలించే క్రమంలో, ప్రభుత్వం ఆ భూముల కేటగిరీని నివాస ప్రాజెక్టులకు మార్చడంతో భారీ ప్రాజెక్టులకు మార్గం సుగమమైంది. పాత ఐదంతస్తుల భవనాలు, ఫ్యాక్టరీలు, స్టూడియోలను కూల్చివేసి వాటి స్థానంలో 20 నుంచి 50 అంతస్తుల భారీ నివాస కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నారు. పంజాగుట్ట, బేగంపేట, అబిడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, సోమాజిగూడ, కవాడిగూడ, వీఎస్‌టీ, గోల్కొండ చౌరస్తాలలో భారీ హైరైజ్ ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి.ఐటీ కారిడార్‌తో పోలిస్తే సెంట్రల్ హైదరాబాద్‌కు ఉన్న మౌలిక సదుపాయాలే దీని పునరుజ్జీవనానికి ప్రధాన కారణం. బస్సు, ఎంఎంటీఎస్ రైలు, మెట్రో కనెక్టివిటీ అందుబాటులో ఉండడం ప్లస్ పాయింట్. కేవలం 20 నుంచి 30 నిమిషాల్లో ప్రైవేట్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా గచ్చిబౌలి, హైటెక్ సిటీలకు చేరుకునే సౌలభ్యం ఉంది. నగరంలోనే అత్యుత్తమ విద్యా సంస్థలు, కార్పొరేట్ హాస్పిటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, హుస్సేన్ సాగర్ వంటి పర్యాటక ప్రాంతాలు సమీపంలోనే ఉన్నాయి.తరతరాలుగా సెంట్రల్ హైదరాబాద్‌లోనే నివసిస్తున్న వ్యాపారవేత్తలు, ఉద్యోగుల కుటుంబాలు తమ నివాసాలను నూతన జీవనశైలికి తగ్గట్టుగా అప్ గ్రేడ్ చేసుకోవాలని కోరుకుంటున్నారు.

జాతీయ ఏక్తా దివస్ పరేడ్‌లో మంచిర్యాల జిల్లా ప్రతినిధులు

జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన 13 మంది సభ్యులు



మంచిర్యాల, 2,నవంబర్ (ప్రజా జ్యోతి): గుజరాత్ లోని ఏక్తా నగర్‌లో అక్టోబర్ 31న సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో నిర్వహించి న జాతీయ ఏక్తా దివస్ పరేడ్‌లో మంచిర్యాల జిల్లాకు చెందిన 13 మంది ప్రతినిధులు పాల్గొని జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ ఛాంబర్‌లో ఏక్తా దివస్ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వచ్చిన బృంద సభ్యులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి 400 మంది హాజరుకాగా, మంచిర్యాల జిల్లా నుంచి ఐదుగురు పెద్దలు, ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొనే అవకాశం లభించిందన్నా రు. కలెక్టరేట్ పరిపాలన అధికారి, జిల్లా నోడల్ అధికారి దేశ్ పాండే శ్రీనివాసరావు నేతృత్వంలో ఈ బృందం ఏక్తా దివస్ వేడుక ల్లో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ బృందంలో రైతులు, వ్యాపార వేత్తలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. జాతీయ స్థాయి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ భావనతో పాటు సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలు, దేశానికి ఆయన చేసిన సేవల గురించి ఎన్నో విషయాలు తెలు సుకుని ఆనందం వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు